ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Reg. H. 309

ఉదయం*

Largest Circulated Telugu Daily Published From The Capital

యస్.కె. సుగంధపు పన్నీరు అరౌలీ 50 పై
అతిరుచికరమైనది
ఒక్కసారి వాడండి
(MFG) PHONE: 55352
The AJANTHA NUT CO.
Rahim Pura, HYDERABAD-6 (A.P.)
జిల్లాలలో ఏజంట్లు కావలెను.

ఆంధ్రభూమి

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH

ఎడిటర్: గోరాశాస్త్రి

112211

సంపుటి : 11 సంచిక 19 * సికిందరాబాద్ 20—10—1970 మంగళవారం * 6 పేజీలు: 12 పైసలు

కనీస అవసరాలదృష్ట్యా రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడి హెచ్చించడం అవసరం

పద్దులను నికరపరచిన తరువాత ప్రణాళికా సంఘాన్ని కోరే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 19

వివిధశాఖల అధికారులతో సంప్రతించి కనీస అవసరాలను నికరపరచిన తర్వాత రాష్ట్రప్రభుత్వం నాలుగవ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడి మొత్తాన్ని పెంచమని ప్రణాళికా సంఘాన్ని కోరనున్నది రాష్ట్ర నాలుగవ పంచవర్ష ప్రణాళిక వ్యయాన్ని ప్రణాళికాసంఘం 421 కోట్లకు తగ్గించింది

రాష్ట్ర ప్రభుత్వం నాలుగవ పంచవర్ష ప్రణాళిక వ్యయాన్ని 650 కోట్లకు ప్రతిపాదిస్తే ప్రణాళికా సంఘం కేటాయింపు పంచవర్ష ప్రణాళికా సంఘం దాని పైపరిధి తగ్గించింది అధికారి ప్రకటించారు ఈ విషయాన్ని వివరించుతూ ప్రణాళికాసంఘం నిర్ణయించిన 421 కోట్ల రాష్ట్ర అవసరాలకు సరిపోవని మూడవ పంచవర్ష ప్రణాళికలో మిగిలిఉన్న పనులపై చేయవలసిన ఖర్చు 360 కోటు ఉంటుందని కనీస నాలుగవ ప్రణాళికలో కనీసవసరాలకై కేటాయింపులకు తగినంతగా నిధులు మిగిలి ఉండవని తెలిపారు.

రాష్ట్రప్రభుత్వం బొగ్గుగనుల పరిశ్రమ నాన్ని చేపట్టింది పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరిత పరచవలసిఉన్నది అధికారి పేర్కొన్నారు. రాష్ట్రనాలుగవ పంచవర్ష ప్రణాళికకై కేటాయించిన 421కోట్లలో 86 కోట్లు నీటిపారుదల పథకాలకు, 133కోట్లు విద్యుత్శక్తికి ప్రత్యేకించారు. కాని రాష్ట్రానికి ఇంగేపనికి పథకాలకై 130కోట్లు విద్యుత్శక్తి పథకాలకై 175కోట్లు కావాలని అయన అన్నారు.

మహేంద్రగిరి ప్రాజెక్టుకు మూడ కోటు, పంబిరా నీటిపారుదల పథకానికి 11కోట్ల రూపాయలు కావాలి.

ఇప్పటివరకు నాలుగవ పంచవర్ష ప్రణాళిక మొదటిసంవత్సరంలో 86 కోట్లరూపాయలను ఖర్చు కాగా పరమాన సంవత్సరంలో తెలంగాణాప్రాంతానికి ప్రత్యేకించిన 9 కోటుకాక 85 కోట్ల రూపాయలను ఖర్చు చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది.

1970-71 సంవత్సరం రాష్ట్రప్రణాళికగురించి ఈ మధ్య రాష్ట్రప్లానింగ్‌శాఖ అధికారులు ప్రణాళికసంఘంతో ఢిల్లీలో ఉమధ్య ప్రాథమిక చర్చలను జరిపి వచ్చారు.

వచ్చేనెలఆరవ రాష్ట్రాలముఖ్యమంత్రుల సమావేశంలో రాష్ట్రాలప్రణాళికలు చర్చకు వస్తాయి.

సిద్ధిపేట ఉపఎన్నికలో ప్రత్యేక రాష్ట్ర వాంఛ వ్యక్తం కావాలి

డాక్టర్ చెన్నారెడ్డి అభిప్రాయం

హైదరాబాదు అక్టోబరు 19 (యుఎన్ఐ)

మెదక్‌జిల్లా సిద్దిపేట నియోజకవర్గం నుండి రాష్ట్రశాసనసభకు జరిగే ఉపఎన్నికలో ప్రజాభిప్రాయం ప్రత్యేక రాష్ట్రంకోసం ఉపఎన్నికలో అభివ్యక్తం కావాలని ప్రజాసమితి అధ్యక్షులుడాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

ఒక ప్రకటన వారపత్రిక మూడవ వార్షిక కార్యక్రమంలో ప్రసంగిస్తూ తెలంగాణా ప్రజలు ఎక్కువ పట్టుదలతో ప్రత్యేక రాష్ట్రసాధనకు కృషి చేయడమో లేక తమ ఉద్యమాన్ని పరిమించుకోవడమో ఆలోచించుకోవలసి ఉన్నదని అయన అన్నారు. ప్రజాసమితి బలిదానాలు పల్చన చిలికలను మెదక్ జిలాలో సమితి గాలను మూసివేయడాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ సమితిలోవారు ఇప్పటికైనా తరిగి కలిసికట్టుగా ప్రత్యేక రాష్ట్రసాధనకు కృషి చేయవచ్చని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

ప్రజాసమితి కార్యక్రమం [illegible] అయన అన్నారు.

కళలో స్పీకర్ పదవికి అధికారకాంగ్రెస్ పోటీ

త్రివేండ్రం, అక్టోబరు 19

కేరళ విధానసభ స్పీకరు పదవికి తమ అభ్యర్థిని నిలబెట్టాలని అధికార కాంగ్రెస్ శాసనసభ్యుల పార్టీ నిర్ణయించినది. అభ్యర్థి పేరు తరవాత ప్రకటిస్తారని పార్టీప్రతినిధి చెప్పారు.

నేడు మాస్కోలో ఇందిర, కోసిగిన్ చర్చలు

మాస్కో, అక్టోబరు 19 (పి.టి.ఐ)

ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ (మంగళవారం వారు) శ్రీమతి ఇందిరా గాంధీ మాస్కోవిమానాశ్రయంలో కాలిపెట్టగా అగినప్పుడు సోవియట్ ప్రధానమంత్రి కోసిగిన్ అనేక విషయాలపై సంప్రదింపులు జరుపుతారు.

విమానాశ్రయంలో లాంఛనాలు చేసుకొనే ఉభయప్రధానులు తమ సలహాదారులతో కలిసి ఈనా అనే ఎకెలోగల అతిథిగృహానికి వెడతారు. వీరికి మూడు గంటల వ్యవధిమాత్రమే ఉంటుంది. ఈ మూడు గంటలలో ప్రధాన రాజకీయాల సింహావలోకనం చేస్తారు.

చిల్లర దుకాణాదారు తగాదాలో ఇద్దరు విద్యార్థుల హత్య

కాన్పూర్, అక్టోబర్ 19 (పి.టి.ఐ)

పాక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి లిద్దరిని తగాదాలో ఒక చిల్లర దుకాణదారు కత్తితో పొడిచి చంపివేశాడు.

ఈ ఇద్దరిలో ఒక విద్యార్థి అక్కడికక్కడే మరణించాడు. పరారైన అనుమానితుడిని చెప్పిన తర్వాత పోలీసు వివరణ.

తగాదాలో దుకాణదారు కూడా గాయపడాడు. అతనిని ఆసుపత్రిలో చేర్చారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు జరిపిస్తున్నారు.

స్కూలు విద్యార్థులు పిల్లల్ బ్యాక్లిల ధరించి మౌనంగా ఊరేగింపు జరిపి తమ సహాధ్యాయులకు ప్రదాంజలి ఘటించారు.

బెంగాల్‌లో ప్రజాస్వామిక ఐక్యసంఘటన ఏర్పడే సూచన: అజయ్ వెలడి

న్యూఢిల్లీ, అక్టోబర్ (పి.టి.ఐ)

పశ్చిమబెంగాల్‌లో వచ్చే ఎన్నికలలో పాల్గొనేందుకు ప్రజాస్వామిక పక్షాలతో మూడవ వ్యవస్థీకరణ ఏర్పడే అవకాశాలున్నట్లు బంగ్లా కాంగ్రెస్ నాయకుడు శ్రీ అజయ్ ముఖర్జీ పేర్కొన్నారు అన్నారు.

తమ్మధ్యాశయం మార్క్సిస్టు కమ్యూనిస్టులను దూరంగా ఉంచడమని ఏదో పార్టీలతో ఐక్యసంఘటన ఏర్పడే దీ ఇప్పుడే చెప్పడానికి వీలుపడదని అయన అన్నారు.

పి.టి.ఐ నాయకత్వంలోగల ఎనిమిది పార్టీల ఐక్యసంఘటనలోని పార్టీలతో తాము పేర్పోదగా సంప్రతిస్తున్నట్లు అయన తెలిపారు.

సుందరాంగుల చేతులు కోసే 'ఉన్మాది' చర్యలు తిరిగి ప్రారంభం

కలకత్తా, అక్టోబర్ 19 (పి.టి.ఐ)

రెండు వైపుల సుందరాంగుల చేతులను కోస్తున్న ఉన్మాది తన ఉనికిని మరోసారి రుజువు చేసుకున్నాడు

ఇదివరకు ఒక్కటి కలకత్తా ప్రాంతంలో రద్దీగా ఉన్న బస్సులలో కేవలం యువతుల అందమైన చేతులను కోసిన ఈ ఉన్మాది ఈ సారి కలకత్తా తూర్పుప్రాంతంలోని పిలావర్ రద్దీగా ఉన్న బస్సులో ప్రయాణం చేస్తున్న ముగ్గురు యువతులు ఈ ఉన్మాది చర్యలకు గురైనారు రక్తం కారిగాయాలతో ఈ యువతులను ఆసుపత్రికి చేర్చారు ఆసుపత్రిలో కిటుకట్టి వంపించివేశారు

ఇంతవరకు 17నుండి 24 సంవత్సరాల వయస్సుగల యువతులు ఈ ఉన్మాది వైడు కోతలకు గురి అయినారు. పోలీసులు ఇతని ఆచూకీ తెలియజేసిన తీసనంగా ప్రదర్శిస్తున్నారు.

పరేల్‌నుండి శివసేన అభ్యర్థి విజయం

బొంబాయి అక్టోబరు 19 (పి.టి.ఐ)

బొంబాయి నగరంలోని పరేల్ నియోజకవర్గం నుండి జరిగిన ఉపఎన్నికలో శివసేన అభ్యర్థి శ్రీ వామన్ మహాడిక్ 1,727ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

కమ్యూనిస్టుపార్టీకి చెందిన శ్రీ కృష్ణ దేశాయి హత్యవల్ల ఈ ఉపఎన్నిక జరిగింది కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ కృష్ణ దేశాయి భార్య శ్రీమతి మరోజ పిడేశాయి పోటీ చేశారు.

పరేల్ ప్రాంతంలో పోలీసు కాల్పులు

బొంబాయి అక్టోబరు 19 (పి.టి.ఐ)

ఉత్తరబొంబాయిలోని పరేల్-నయాగాం ప్రాంతంలో ఒకబట్టలమిల్లువద్ద గుమిగూడిన జనసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు ఎవరూ గాయపడలేదని పోలీసులు తెలిపారు.

అనుబంధ బడ్జెటు ప్రతిపాదన యోచన లేదని చవాన్ ప్రకటన

నిత్యజీవితావసర ధరల పెరుగుదలపై పార్లమెంటరీ సలహా సంఘ సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ అక్టోబర్ 19 (యు.పి.ఐ)

వచ్చే పార్లమెంటు సమావేశంలో అనుబంధబడ్జెటు ప్రవేశపెట్టే యోచన లేదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రకటించారు.

పార్లమెంటరీ సలహాసంఘ సమావేశంలో జనసంఘసభ్యుడు శ్రీ కె. ఎల్. గుప్త అడిగినప్రశ్నకు సమాధానంగా శ్రీ చవాన్ అనుబంధ బడ్జెటుయోచన లేదని హామీ ఇచ్చారు.

అర్థాంతర బడ్జెటువస్తుందన్న వదంతుల వల్ల నిత్యజీవిత వాటాలధరలు గత మాసం రోజులలో బాగా పడిపోయాయని శ్రీగుప్తా అన్నారు

అర్థాంతరబడ్జెటు ఉండదులాగు; అనుబంధపద్దులు మాత్రం పార్లమెంటు మంజూరికి ప్రతిపాదించడం జరుగగలదని శ్రీ చవాన్ చెప్పారు

అర్థికవ్యవహారాల పార్లమెంటరీ సలహా సంఘ సమావేశంలో సమారు మూడు గంటలపాటు జరిగిన చర్చలో నిత్యజీవితావసర, వస్తువులధరల పెరుగుదల గురించి ఆలోచించారు.

సమావేశానికి అర్థికమంత్రి శ్రీ వై.బి. చవాన్ అధ్యక్షత వహించారు.

నిత్యజీవితావసర వస్తువుల ధరల పెరుగుదలవల్ల పేదప్రజల కుటుంబబడ్జెటు 25శాతంమేర దెబ్బతిన్నదని పార్లమెంటు సభ్యులు అన్నారు

గత ఆరుమాసాలలో 6 శాతం నుండి 7.0 శాతంవరకు ధరలుపెరిగిన వస్తువుల జాబితా జనసంఘసభ్యుడు శ్రీ కె. ఎల్. గుప్తా చదివి వినిపించారు. పెద్ద ప్రజలు వాడే వస్తువులధరల విపరీతంగా పెరిగినట్లు శ్రీ గుప్తా ప్రభుత్వం ప్రకటించిన ధరలవే ఉదహరించి చెప్పారు. బంగారుదుంపల ధర గత సంవత్సరానికి క్వింటాలు 70.5 శాతం పెరిగింది. నెయ్య 19శాతం, బాలు 7.8 శాతం, కొబ్బరినూనె 35, ఆలూ మూడు 18 శాతం, నువ్వులు 14 శాతం, కాఫీ 42 శాతం, అరటిపండు 20.8శాతం చేపలపప్పులు 107 శాతం ధరలు పెరిగాయి.

గడచిన 25 నుండి 30 శాతంవరకు పెరిగినట్లు అధికధరలు చెలించవలసి వస్తున్నదని శ్రీ గుప్తా అన్నారు.

నిత్యజీవితావసర వస్తువులధరల పరిరక్షణకు కాస్త్రీయదృక్పథం అవలంబించాలని అయన సూచించారు.

ధరలపెరుగుదలను ఎంతవరకు అరికట్టగలం అన్నదానికన్నా పూర్తిగా వినియోగించాలని మరో జనసంఘసభ్యుడు శ్రీ

(మిగిలిన 2వ పేజీలో)

మార్కెట్ ఫీజు విధింపు చెల్లదని హైకోర్టు తీర్పు

హైదరాబాద్, అక్టోబరు 19

ప్రకటించిన మార్కెటు ప్రాంతం లేని చోట, తగిన పౌకర్యాలు కల్పించకుండా మార్కెటు కమిటీలు మార్కెటు ఫీజును విధించడం చట్టవిరుద్ధమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పుచెప్పినది.

తెలంగాణా ప్రాంతంలోని కొంతమంది రాష్ట్రం, పత్తిపంట పరకలు, కమిషన్ ఏజంటు పెట్టుకున్న రిట్టు దరఖాస్తులపై హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎస్. ఫజల్ అలీ తీర్పువెలువరిస్తూ మార్కెటు కమిటీలు మార్కెటు ఫీజును విధించరాదని ఉత్తరవు చేశారు

రాయలసీమలో భారీ పరిశ్రమను నెలకొల్పే సూచన

హైదరాబాద్, అక్టోబరు 17 (పి.టి.ఐ)

వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో ఒక భారీ పరిశ్రమ నెలకొనగలదనీ, ఈ పరిశ్రమను ఆధారంచేసుకొని అనేక అనుబంధ పరిశ్రమలు ఆధారంచేసుకొని అనే అనుబంధ పరిశ్రమలుకూడా నిర్మాణగలవని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడ మీడియాప్రాయంగా తెలియజేశారు.

లెక్కల్లో అసెంబ్లీలో సమావేశంలో తమ జవాబు పర్యటనాపథకాలను వివరిస్తూ అయన పైవిధంగా చెప్పారు.

రాయలసీమలో వెనుకబడిన భారీ పరిశ్రమ గురించి ముఖ్యమంత్రి మరేదు వివరాలు తెలియజేయలేదు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు పాటుచేయవలసిన అవసరాలను గురించి కేంద్రానికి నివేదిక చెప్పామని అయన అన్నారు

యువకులైన పాంకేకాపెత్తలు అటువంటి ప్రాంతాలలో పరిశ్రమలను నెలకొల్పేట్టు ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి అన్నారు.

రాయలసీమలో కలకత్తాలో ట్రాఫిక్ పోలీసులకు ఆయుధాలు

కలకత్తా, అక్టోబరు 19 (పిటిఐ)

కలకత్తాలో ఒకమాదల ట్రాఫిక్ కానిస్టేబుళ్ళకు కూడా ఆత్మరక్షణకుగాను ఆయుధాలు ఇవ్వాలని చేయ ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

ట్రాఫిక్ పోలీసు ఒకరిని వత్తిళ్లకు హత్య చేసిన సంఘటనల నేపథ్యంలో కాని ప్రభుత్వం ఈ నిర్ణయానికొచ్చింది.

యు.పి. మంత్రివర్గంలో చేరడానికి స్వతంత్రపార్టీ నిర్ణయం

లక్నో, అక్టోబర్ 19

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలో చేరడానికి స్వతంత్ర పార్టీ నేడు నిర్ణయం నైకొన్నది పార్లమెంటరీబోర్డు సమావేశంలో ఈ నిర్ణయం నైకొన్నారు. అసెంబ్లీలో స్వతంత్ర పార్టీ సభ్యులు పలుగురున్నారు.

పుతకరకం ఆహార ధాన్యాలకనీసధర వచ్చే నెలనుండి హెచ్చింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ అక్టోబర్ 19

వచ్చేనెల ఒకటవ తేదీ నుండి ప్రభుత్వం మొక్కజొన్న జొన్నతో సహా అన్నిరకాల పుతకరకం ధాన్యాల ధరనుక్వింటల్ ఒక్కంటికి 55 రూపాయలకు కొనుగోలు చేయడానికి హామీ ఇచ్చినది. ప్రస్తుతం ఈ పుతకరకం ధాన్యాలకు ప్రభుత్వం నిర్ణయించిన ధరక్వింటలుకు 52 రూపాయలు

భారత ప్రభుత్వం మతకరకం ధాన్యాల ధరను క్వింటల్ ఒక్కంటికి 3 రూపాయలను పెంచడానికి నిర్ణయించినదని రాష్ట్ర ప్రభుత్వాలకు ఈవిషయం తెలియ చేసినదని వెల్లడి అయింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం చేసిన సిఫారసుల ఫలితం ఇంచుకొని ఈ హెచ్చింపు జరిగిన ఉండుంది. ముతకరకం ధరలోకూడా క్వింటల్‌కు 5 రూపాయలకు ఈ మధ్యనే ప్రభుత్వం పెంచింది

ఆహార ధాన్యాల ధరలు తగ్గకుండ కన్పించే పక్షంలో మార్కెటింగు ధరలను ధాన్యం కొనుగోలు భారత ఆహార ధాన్యాల కార్పొరేషన్‌కు కేంద్ర ప్రభుత్వం సలహా యిచ్చింది. గోధుమల విషయం కారణంగా ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగి పల్లల పేరుకొని పోతున్నాయని కొన్ని రాష్ట్రాలు పేర్కొనుటయం కారణంగా కేంద్ర ప్రభుత్వం ఈ సలహాను ఆహార ధాన్యాల కార్పొరేషన్‌కు ఇచ్చినది.

రైతులు తమ ఉత్పత్తులలో అధికమైన వాటిని ఆహారధాన్యాల కార్పొరేషన్ విక్రయించడానికి వెనుకాడుతున్నారని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో అకాలవర్షాలు పడటం వల్ల పంటలు బాగా దెబ్బతిన్న ఆహార ధాన్యాలను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు రైతులు అమ్మజూపినట్లు కార్పొరేషన్ వర్గాలు తెలిపాయి. ధాన్యాలకు ధరలు పెరగడం వల్ల ఆహారధాన్యాల కార్పొరేషన్ తక్కువ ధాన్యాలను కొనుగోలు చేయగలిగింది. నిజామాబాదు, వరంగల్, కరీంనగర్ జిల్లాలలో అధికంగా మొక్కజొన్న పండుతుంది అవసరమైన గుజరాత్ మహారాష్ట్రాలలో మార్కెట్ ఉన్నా దాని అక్కడికి రవాణా చేయడంపై నిర్బంధాలు ఉన్నాయి

ఐ. ఒ. సి. డైరెక్టర్‌గా మేరినాయుడు

న్యూఢిల్లీ అక్టోబర్ 19

రాజ్యసభ మాజీ సభ్యురాలు శ్రీమతి మేరినాయుడు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐ.ఒ.సి) డైరెక్టర్‌గా నియమితు లయ్యారు.

1964 నుండి 70 మార్చివరకు అమె రాజ్యసభ సభ్యురాలుగా పనిచేసారు 1968లో వాక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో భారత ప్రతినిధివర్గంలో సభ్యురాలు

హాలుడెన క్యుబెక్ మంత్రి అంతిమలేఖ

మాంట్రియల్, అక్టోబరు 19 (రాయిటర్)

తనను విడిచి తిప్పవాడం మంత్రి కాపాడగలిగినప్పటికీ వదుత్నాలవల్ల తన మరణము తధవంతేరం రక్షణాతీతం తప్పదని హెచ్చరిస్తూ వారం రోజుల్లోగా క్యుబెక్ కార్మికమంత్రి పియరెలాపోర్టే ఒక లేఖ వ్రాశారు

క్యుబెక్ ప్రధాని రాబర్ట్ బౌరాసా వారికి ఆ లేఖలో అయన తనమీద జరిగిన చర్యలకు క్షమాపణ అడిగారు. లేఖవ్రాసిన వారం రోజులకు అయనశవం బయటపడినది

అనేకంలో వారిని ఆలేఖలో అయన ఇలా పేర్కొన్నాడు. నా నిర్దిష్టలు ఇవేనా చేసేయారు, ఎల్లి, చెల్లెళ్ళు నా కుటుంబం పిరికిదనికి వెరి అధారంలేదు

"నా మరణం వల్ల వారికి తరిగి సమస్యలుతుంది. నా చావు ప్రతీకలు మీ మీద ఆధారపడి ఉన్నాయి"

ఉగ్రవాదులు కిడ్నాపుచేసి రాజకీయ ఖైదీలందరిని విడుదల చేయడమే నిర్దిష్ట మార్గమని ఆ లేఖలో అయన అభిప్రాయం వ్యక్తపరచినాడు.

అరెస్టు వారంటు జారీ

ఇది ఇలాఉండగా లాపోర్టు మరణానికి సంబంధించి పోలీసులు ఒక అరెస్టు వారంటు జారీచేశారు.

అటు తీవ్రవాదులు తమ కార్యక్రమాలను హింసాత్మకంగా అంతకంతకు పెంచుతూ పోతున్నారు. ఈ నెల 5 న బ్రిటిష్ దౌత్యాధికారి జేమ్స్ క్రాస్‌ను హత్యచేసిన మరి నెలరోజుల్లో ఈ బెదిరింపు లేఖ ఒక పత్రికలో దొరుకుతుంది.

సంస్థానాధీశుల పిటిషన్‌పై సుప్రీంకోర్టు పరిశీలనకు రాజ్యాంగనిబంధన అవరోధంకాదు

రాష్ట్రపతి ఉత్తర్వు చెల్లదని వాల్లీవాలావాదన కొనసాగింపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 19 (పి.టి.ఐ)

పదవాదులు పరిగణన రద్దుచేసిన రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వు చెల్లదన్న దరఖాస్తు రాజ్యాంగంలోని 363 ఆర్టికిల్ ప్రకారం సుప్రీంకోర్టు పరిశీలించడానికి వీలులేదు "వివాదం"అని భావించడానికి వీలులేదు శ్రీ ఎస్.ఎ. వాల్లీవాలా వాదించారు

"ఈ కేసులో ముఖ్యమైన అంశం విమర్శలో సంస్థానాధీశులమధ్య పరిగణనా ముఖ్యమైనదిగా రద్దుచేసే అధికారం రాజ్యాంగరీత్యా రాష్ట్రపతికి ఉన్నదా అనేదే.

నేడు రెండవరోజున తన వాదాన్ని కొనసాగిస్తూ శ్రీ వాల్లీవాలా ఈ వాదాన్ని సుప్రీంకోర్టు పరిశీలించకూడదనే ప్రశ్నకు లేదనడానికి కారణాలను వివరించారు.

రాజ్యాంగరీత్యా రాష్ట్రపతి అధికారాలను పరిమితిపెట్టే ఏ శాసనం ఇదివరకు ఉన్నదాలోనే అంశాలపై ఉద్భవించిన వివాదాలకు, వాటికి సంబంధించి రాజ్యాంగంలో కలరరిక్కిన్నట్లు సంబంధించిన వివాదంకాని కాదు అని అయన అన్నారు.

అప్పుడు వ్యాయిమూర్తి భారవ కొద్ద ద్వారా అమలు పరచబడుచున్న మా హక్కులలో చెప్పాలని ప్రశ్నించగా అది రాజ్యాంగంలోని 363ఆర్టికిల్ ప్రకారం ఉద్భవించిన హక్కు చెప్పాలన్నారు

సమాధానమిస్తూ శ్రీ వాల్లీవాలా ఆదేశాత్మక పరిశీలనకు వీలుకాదు అని అన్నారు

ఈ సందర్భంలో వాల్లీవాలా 1950 ఫిబ్రవరి 25 న తేదీనాడు రాష్ట్రపతికి రాజ్యాంగ సమస్యకు మధ్య జరిగిన ఒడంబడిక గురించి ఉదహరించారు. పరిపాలనకు సంబంధించినదనీ, దానికి రాజ్యాంగ పత్రానికి ఉండే పవిత్రత ఉన్నదని అన్నారు. ఆ ఒడంబడిక ద్వారా సంస్థానాధీశుడికున్న హక్కులు భార్యలకు రాజభరణాల చెల్లింపు మొదలగునవని అన్నారు.

1950 లో ఒడంబడిక పడినది. 1952లో సంస్థానాలు

(మిగిలిన 2వ పేజీలో)

స్వల్ప ఆదాయవర్గాలకు గృహవసతి కల్పనకై ప్రయివేటు పెట్టుబడులు

కేంద్రమంత్రి కె. కె. షా అభిప్రాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 19 (యు. ఏ. ఐ)

తక్కువ ఆదాయ వర్గాలవారికి గృహవసతి కల్పనకై ప్రయివేటు వర్గాల తమ పెట్టుబడులను పెట్టడానికి తగిన ప్రోత్సాహాన్ని యిచ్చే పక్షంపై కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని గృహనిర్మాణశాఖ మంత్రి కె. కె. షా నేడు తెలిపారు.

గృహవసతి కల్పనలో ఎదురౌతున్న ఆర్థిక కార్యక్రమాన్ని పరిశీలించేటప్పుడు కేవలం ప్రభుత్వకృషివల్లనే గృహవసతి కల్పన సమస్య పరిష్కారం కావడం అసాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ గృహనిర్మాణపథకం ఏర్పరిచింది.

గృహవసతి కల్పనకై ప్రయివేటు వర్గాల పెట్టుబడులను ఆకర్షించాలని, తక్కువ ఆదాయవర్గాలవారి గృహవసతి కల్పన ముఖ్యమైన అంశమని షా అన్నారు.

తక్కువ ఆదాయవర్గాలకు ఇండు కట్టడంపై ప్రయివేటువర్గాలు పెట్టే పెట్టుబడుల మీద కొంతభారంపన్ను విధించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కేంద్ర శాఖామంత్రి తెలిపారు.

సమకూర్చిన అధికారుల దాదాపు [illegible] దూరదర్శన్ చేసిన, మూడవదైన ప్రతిపాదనలు ఈ కమిటీ పరిశీలించి మరికొన్నిటిలో వివరించే అంశాలను [illegible] అభిప్రాయాలు [illegible] వర్గాలకు వాడ్యం అవసరపడ్డప్పుడు వాటిపై వత్తి మరికొన్నిటిలో ఒకటిరెండు కాంగ్రెస్ సభ్యులు పేర్కొన్నారు అన్నారు.

సంస్థానాధీశుల పిటిషన్‌పై సుప్రీంకోర్టు పరిశీలనకు రాజ్యాంగనిబంధన అవరోధంకాదు

రాష్ట్రపతి ఉత్తర్వు చెల్లదని వాల్లీవాలావాదన కొనసాగింపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 19 (పి.టి.ఐ)

పదవాదులు పరిగణన రద్దుచేసిన రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వు చెల్లదన్న దరఖాస్తు రాజ్యాంగంలోని 363 ఆర్టికిల్ ప్రకారం సుప్రీంకోర్టు పరిశీలించడానికి వీలులేదు "వివాదం"అని భావించడానికి వీలులేదు శ్రీ ఎస్.ఎ. వాల్లీవాలా వాదించారు

"ఈ కేసులో ముఖ్యమైన అంశం విమర్శలో సంస్థానాధీశులమధ్య పరిగణనా ముఖ్యమైనదిగా రద్దుచేసే అధికారం రాజ్యాంగరీత్యా రాష్ట్రపతికి ఉన్నదా అనేదే.

నేడు రెండవరోజున తన వాదాన్ని కొనసాగిస్తూ శ్రీ వాల్లీవాలా ఈ వాదాన్ని సుప్రీంకోర్టు పరిశీలించకూడదనే ప్రశ్నకు లేదనడానికి కారణాలను వివరించారు.

రాజ్యాంగరీత్యా రాష్ట్రపతి అధికారాలను పరిమితిపెట్టే ఏ శాసనం ఇదివరకు ఉన్నదాలోనే అంశాలపై ఉద్భవించిన వివాదంకాదు. వాటికి సంబంధించి రాజ్యాంగంలో కలరరిక్కిన్నట్లు సంబంధించిన వివాదంకాని కాదు అని అయన అన్నారు.

అప్పుడు వ్యాయిమూర్తి భారవ కొద్ద ద్వారా అమలు పరచబడుచున్న మా హక్కులలో చెప్పాలని ప్రశ్నించగా అది రాజ్యాంగంలోని 363ఆర్టికిల్ ప్రకారం ఉద్భవించిన హక్కు చెప్పాలన్నారు

సమాధానమ

పంచాంగం

మంగళవారం అక్టోబరు 20

వ్యక్తి శ్రీ శాంధ్రమాన సాధారణ నామసంవత్సర ఆశ్వయుజ కృష్ణ పక్షి తదియ రం. 5-54 నిల వరకు. తదుపరి పంచమి ఆర్ధ రాత్రి గం. 3-08 నిల వరకు తర్వాత పూర్వాషాఢ నక్షత్రం ఉదయం గం 10-36 నిల మంది గం. 12-18 నిల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము వర్షాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకార్యలేవకూ శుభకరం సంబంధ విషయములకూ. గృహనిర్మాణమందు మార్పులకూ. వ్యాపార సంబంధ విషయములకు శుభము కాదు

పశ్చిమ దిక్కు ప్రయాణముల వ్యాపారపు ఒప్పందములకూ, గృహముల భూముల కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్త్రీకార్యములకూ. బహిరంగ సభలకూ శుభము కాదు.

వ్యాపారదారులు- పెండ బంగారములు, వస్త్రములు పేర్లుధర తగ్గును. మూలిక, మూలిగింజలు, వతి, ఒకవారం యథాతథముగా ఉండును.

ఆంధ్రభూమి

మంగళవారం, 20 అక్టోబర్ 1970

"నవీన వలస విధానం" ఒక పరిశీలన

అభివృద్ధి పొందుతున్న దేశాలు నవీన సరళి వలస విధానాన్ని ఎదుర్కొంటున్నాయని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ హెచ్చరించారు. ఢిల్లీలో సమావేశమైన ప్రపంచ శాంతి సమితి అధ్యక్ష మండలి సదస్సులో ప్రసంగిస్తూ అగ్రరాజ్యాల సంపన్న రాజ్యాల ఆర్థిక విధానాలు బలహీన దేశాలను పరోక్షంగా వేధిస్తున్నాయని ప్రకటించారు. అటువంటి ఒత్తిడులను ప్రతిఘటించవలసిన అగత్యాన్ని వివరించారు.

"ప్రపంచ శాంతి మండలి" పేరిట వ్యవహరిస్తున్న సంస్థ కమ్యూనిస్టు రాజ్యాల "విశ్వమిత్ర సృష్టి."- నేరుగా సంబంధం ఉన్నట్లు కనిపించకుండా కమ్యూనిస్టు రాజ్యాలు గడుసుగా వ్యవహరించినా, యథార్థం అందరికీ తెలుసును సోవియట్ రష్యా నియంతలు రకరకాల అంతర్జాతీయ సంస్థలను తెరవెనకనుండి స్థాపించి, ప్రోత్సహిస్తారు;- సహాయం అందిస్తారు; వాటి కార్యకలాపాలను తమ పర్యవేక్షణలో రూపొందిస్తారు అలాంటి సంస్థలలో "ప్రపంచ శాంతి మండలి ఒకటి అయా దేశాలలోని వామపక్షాలవారూ, కమ్యూనిస్టు పార్టీలు ఆశీర్వదించిన "ప్రగతివాదులూ" సదరు మండలిలో చేరి హడావుడి చేస్తూంటారు. కలగూరగంప ఆదర్శవాదులకు శాంతిమండలి ఆశ్రయమిస్తుంది;- అతే- అది నిజమైన అంతర్జాతీయ సంస్థ కాదు;- ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తుందో వివరించడానికి సాధ్యంగాని స్థితిమధి

ఐనా- పాక్షిక దృక్పథంతో వ్యవహరించకపోతే శాంతి మండలి సదాశయాలను ప్రపంచశాంతి ప్రియులందరూ అభినందించాలి,- వారి కృషితో సహకరించాలి.

అక్కడే ఇబ్బంది వస్తున్నది:- సోవియట్ రష్యా వలస విధానాన్ని శాంతిమండలి ఎన్నడూ ఖండించదు. రష్యా పరిపాలకుల వాణికి శాంతి మండలి ఒక "ప్రతిధ్వని".- పాక్షిక దృక్పథంతో. ప్రపంచశాంతి గురించి గంభీర ప్రకటనలు చేసే సంస్థ కృషికి అంతగా మన్నన లభించదు;- శాంతిమండలి సభ్యులు వారిలో వారే గిరగిరా తిరిగి, తమ కృషిని ప్రచారం చేస్తూంటారు.

శ్రీమతి గాంధీగారు నవీన వలసవిధానం గురించి ప్రస్తావించారు;- వర్ధమాన దేశాలు స్వతంత్రంగా వ్యవహరించి, అగ్రరాజ్యాల కుతంత్రాలను ప్రతిఘటించాలన్నారు.

విధిగా ప్రతిఘటించాలి;- అతే- వర్ధమాన దేశాలమధ్య ఐకమత్యం ఉన్నదా?- అదే కొరవడింది:- అగ్రరాజ్యాలకు వాటి స్వప్రయోజనాలను ఎలా సంరక్షించుకోవాలో చక్కగా తెలుసును;- అమెరికా, రష్యా దేశాలమధ్య చాలా విభేదాలున్నాయి;- మిత్రభావం శూన్యం;- ప్రపంచాధిపత్యంకోసం పోటీ పడుతున్నాయి

అతే ఒక్క ముఖ్యాంశంలో ఉభయదేశాల పాలకులూ మౌనంగా ఒక అంగీకారానికి వచ్చారు;- బలహీన రాజ్యాలను తమ స్వప్రయోజనాలకోసం హాయిగా వినియోగించుకోవచ్చును;- అంతవరకూ అభ్యంతరం లేదు.- ఏ ప్రాంతాలను ఎవరు దోచుకోవాలి?- రష్యా అమెరికా పాలకుల తగాయిదాలు అంతవరకే;- కొన్నిచోట్ల నందికుదురుతుంది:- రష్యా ప్రాబల్య పరిధిలో అమెరికా జోక్యం ఉండదు;- అమెరికా విషయంలో రష్యా కూడా అలాగే వ్యవహరిస్తుంది.

గంభీర ప్రకటనలూ వరస్వర దూషణలూ ప్రచార హోరా - వాటిని చూసి భ్రాంతి చెందరాదు.- పాలసీలను నిశితంగా పరిశీలించి పరిణామాలను గమనించి, వర్ధమాన దేశాలు గుణపాఠాన్ని నేర్చుకోవాలి.

మూడవ ప్రపంచ సంగ్రామం వచ్చినానరే తమ ఆదర్శాలను అనుసరించి వర్ధమానదేశాలను ఉన్నతికి తీసుకు రావాలనే సంకల్పం రష్యా అమెరికా దేశాలకు సుతరామూ లేదు;- నిజానికి ఆసియా, ఆఫ్రికా దేశాల అభివృద్ధిని వీలైనంత వరకూ నిరోధించాలని రెండు దేశాల పాలకులూ మూకుమ్మడి ఒప్పందం కుదుర్చుకున్నారు

ఆగ్నేయాసియాలో, పశ్చిమాసియాలో, ఆఫ్రికాలో సానికంగా ఉద్రిక్తతలు కొనసాగుతూండాలి;- తాము మధ్యవర్తులుగా వ్యవహరిస్తారు - ఎక్కడా ఐకమత్యం రాకూడదు;- సంఘర్షణలు జరుగుతూండాలి.- శాంతి ఏర్పడితే "ప్రమాదం" వస్తే, తామే ఉద్రేకాలను వ్యాప్తిస్తారు

పశ్చిమాసియా ఒక చక్కని ఉదాహరణ:- అరబ్.- ఇజ్రేల్ తగాయిదాకు 22 సంవత్సరాలు గడిచినా పరిష్కార మార్గం ఇంతవరకూ గోచరించడంలేదు;- అరబ్ రాజ్యాల మధ్య సఖ్యభావం ఎన్నడూ లేదు:- నిరంతర కలహాలతో కుట్రలతో, కుహకాలతో,- సతమతమవుతూంటాయి. ఇటు అరబ్ దేశాలకూ అటు ఇజ్రేల్‌కూ ఆయుధాల సరఫరాను అగ్రరాజ్యాలు పూర్తిగా నిలిపివేస్తే తప్పనిసరిగా పరిష్కారం కుదురుతుంది;- అక్కడ నిజంగా శాంతి ఏర్పడాలని అగ్రరాజ్యాలూ, సంపన్న పశ్చిమదేశాలూ, కాంక్షిస్తే ఆయుధాల సరఫరా నిలిపివేత క్షణంలో పని.

పశ్చిమాసియాలో శాంతి అగ్రరాజ్యాల స్వప్రయోజనాలకు భంగకరం;- యుద్ధం విస్తరించదు;- కాని ఉద్రిక్త వాతావరణం కొనసాగాలి సంపన్న రాజ్యాలకు ఆయుధాల మార్కెటు అవసరం;- ఉభయ పక్షాలకూ ఆయుధాలు విక్రయిస్తూంటారు;- లాభాలు జేబులో వేసుకుంటూ "శాంతి" అంటూంటారు;- మరణించేది స్థానికులు.- ఆసియా, ఆఫ్రికా, జనావళి పాదాలను హాయిగా ఖర్చు పెట్టవచ్చును.

ఆగ్నేయాసియాలో కూడా అదే పాలసీ. వియత్నామ్ యుద్ధం అంతకాలం కొనసాగినా, రష్యా చేసిన సహాయం స్వల్పం.

ఇండియా పాకిస్తాన్ దేశాలమధ్య ఉద్రిక్త వాతావరణం శాంతించరాదు;- అగ్రరాజ్యాలు ఇంధనాలు వేస్తూంటాయి;- మధ్యవర్తులుగా వ్యవహరిస్తూంటాయి

ఆసియా, ఆఫ్రికా, దేశాలు కొత్త వలస విధానాన్ని ఎదుర్కోవడం ఎలాగ?- సినాదాలను మరచిపోయి ఒక్కసారి నిష్పాక్షికంగా తిలకిస్తే ఆసియాలో, ఆఫ్రికాలో ఒకదేశానికీ మరొక దేశానికీ, ఎందులోనూ పోలికలేదు;- సన్నిహితత్వం శూన్యం;- దేని సమస్యలు దానివి - అన్నింటికీ పశ్చిమ రాజ్యాలతో లంకెలున్నాయిగాని, వాటిలో వాటికి అనుబంధం లేదు;- సంస్కృతిలోనే విపరీతమైన వ్యత్యాసాలున్నాయి

నూతన వలస విధానం వచ్చిపడింది:- కారణం పశ్చిమ రాజ్యాలు సాధించిన అత్యద్భుత వైజ్ఞానిక సాంకేతిక ప్రగతి;- వెనుకటివలె దేశాలను ఆక్రమించి, పరిపాలించవలసిన అవసరం ఇకాళ లేదు;- ప్రమేకుండా దోచుకోవచ్చును;- ఆర్థిక సాంకేతిక సహాయం అందించే నెపంతో తమ స్వప్రయోజనాలను నెరవేర్చుకుంటూ, కీర్తి కూడా సంపాదించవచ్చును:- నేటి అసమ్య సాంకేతిక ప్రగతి పరిణామాలు అలా ఉన్నాయి;- వర్ధమాన దేశాల పరిస్థితులనూ "నవీన వలస విధానం" నినాదం వెనుకనున్న యథార్థాలనూ, రేపటి వ్యాఖ్యలో పేర్కొనాలి.

నవంబరు 5న సి. ఆర్ దాసు శతాబ్ది ఉత్సవం

సభలు జరపాలని

గోష్ఠి సుబ్బారావు విజ్ఞప్తి

అమలాపురం, అక్టోబర్ 19

అఖిలభారత స్వరాజ్యపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ సుమ్మిరిదల వెంకట సుబ్బారావు గారిట్లు ప్రకటించుచున్నారు.

నవంబరు 5వ తేదీన దేశబంధు చిత్తరంజన్ దాసుగారి శతజయంతి జరుపవలెనని సంకల్పించినట్లు తెలియుచున్నది. ఆ సందర్భమున భారత ప్రభుత్వము ఒక ప్రత్యేక తపాలా బిళ్ళను జారీ చేయుచు వెలువడుదానని హామీ.

"ఆ ప్రాయములో యిటీవల మనదేశమందు స్వాతంత్ర్య రాజకీయ కార్యక్షేత్రలో దేశబంధుగారిక్కడు అతడు "స్వరాజ్య విధానమును" మిటలిన ప్రజాస్వామ్య మనము గాంధేయము అతడు స్వరాజ్య పార్టీ 1924, 1934 సంవత్సరములలో రెండు జరుపుకొనుచు, గ్రామీణ ప్రజాస్వామ్య విధానమును కాపాడేవి ప్రజల కష్టపరిస్థితులలో దేశీయులు మన్ధరిం చుటకు మీయా పార్టీయే శరణ్యమగునేమో? ఎవరు చెప్పగలరు? కేంద్రీకృత పార్లమెంటరీ విధానము ఇచ్చట పరిపాలనలు యివ్వడే తెలుపలసిగుచున్నది అట్టి తరి దేశబంధుడు కేంద్రీకరణ మా తమ స్వయంపోషక బలము దెసకి ప్రజాస్వామ్య (డిసెంట్రలైజేషన్)లను మనమిక అరాధించి ఎలుకియు దమ పరిపీయ పీఠలో ఎవరికి రాజ్యమునకు వాటి పరిపాలనా యిచ్చుట ఆదియా పెంగపోసి ముందుగ పిర్ధరించి ఎవ దాసు ఉపదేశమును విస్మరించుటయే మన దేశీయపీఠయందలి ప్రధానలోపము జ్ఞలనువారు గ్రహింపకపోవు అటితరి యీ సందర్భమున అతడు దేశీయులందరు విధివిగ సభలు కొనలు జరిపించి యిప్పటి మన పరిపాలన కాపాడియుమల్ మరుగున పరిపోయిన శ్రీ చిత్తరంజన్ దాసు బోధలు, భావములను పెంపొందించి తాము తరించి, దేశమునదరించెదరుగాక! యని కోరుచున్నాను"

ముదిరాజ ఆర్థిక సంక్షేమ సంఘ దసరా సమ్మేళనము

హైదరాబాద్ అక్టోబర్ 19

అఖిలభారత ముదిరాజ ఆర్థిక సంక్షేమ సంఘ భవనంలో ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5-00 గంటలకు శ్రీ పత్తి వారాయణప్రకాశం మరియు దసరా సమ్మేళనం శ్రీమతి రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగినది.

శ్రీ బి యాదగిరి, శ్రీ జి. రాజారావు, శ్రీ పాపయ్య, టి అంజయ్య, శ్రీ యం. కేశవరావు (కేంద్ర సంఘ ప్రచార కార్యదర్శి) శ్రీ జి. సత్యయ్య, శ్రీ పి రాజేష్ (కేంద్ర సంఘ కార్యదర్శి) ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీమతి రాజ్యలక్ష్మి (కేంద్ర సంఘ అధ్యక్షులు) ముదిరాజ పిల్లలకు కొరకు హాస్టలు నిర్మించాలనూ మరియు పాంచి సంఘాలు, జిల్లాల కొరకు గ్రామ గ్రామాలలో కుటీర పరిశ్రమలు స్థాపించాలని పరకట్టాల నిర్మాణాలకు తోడ్పడాలని ఆమె ప్రసంగిస్తూ పిలుపు చేశారు.

శ్రీ బి యాదగిరి సందర్భ సమర్పణ చేశారు.

మానవం పలిలో వంతెన నిర్మాణం

విశాఖపట్నం నమితి నిర్ణయం

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, అక్టోబర్ 19

ఏకమాయిడి, మూలమొర, పాలిమామిడి, కైలపల్లి, మరిపలి కలవ, మొరంగ్ పలి ఎత్తైనారు గ్రామాలలో హరిజనుల ఇళ్ల నిర్మాణానికి విశాఖపట్నం సంఘ యతీనమితి తీయి సంఘం నిశ్చయించింది

కాతగడి మరిపలి గ్రామాలలో మంచి నీటి బావులనిర్మాణం ఇదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలకు వైద్యాధికారుల వసతి గృహాలకు విద్యుచ్ఛక్తి సరఫరా. ఎంపెల్లి రోడ్డు నిర్మాణ కార్యక్రమాలను సమీక్షించారు

మానవసంఘానికి చిత్తరంజన్ పీఠిపాడు దేశ పోకర్యాలు, పనుకూర్చాలనీ వంతెన నిర్మించాలనీ ఇటీయి సంఘ సమావేశంలో నిర్ణయించారు

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి

ఉత్తరప్రదేశ్ నూతన మంత్రివర్గ లక్ష్యాలపై టి. ఎన్. సింగ్ ప్రకటన

లక్నో, అక్టోబర్ 19 (యు. ఎస్. ఐ)

ఉత్తర ప్రదేశ్‌లో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, వ్యవసాయక సంస్కరణలకూ తమ అత్యధిక ప్రాధాన్యం ఇస్తామన్నట్లు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి టి ఎన్ సింగ్ ప్రకటించారు

సంయుక్తదళ్ ప్రభుత్వానికి కేంద్రంనుంచి పరిపాలనపరంగా తలెత్తుతాయని అనుకున్న కేంద్ర, రాష్ట్ర సంబంధాలు పరిష్కారమైనట్లు కనబడుతున్నవనీ ప్రత్యేక కాంగ్రెస్ లెజిస్లేచరీ పార్టీ సభలో ప్రసంగిస్తూ అయన అన్నారు.

తమ మంత్రివర్గం అధికారంలో కొనసాగగలదని అయన అన్నారు.

పోలీసులు ఎవరి గతి నొప్పి కాదు ప్రజాస్వామ్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీయే రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం కూడా కృషి చేస్తుందని అయన అన్నారు.

జాతీయ వాద ప్రజాస్వామిక శక్తుల మరింత బలపడటానికి పిలుపు "మాతృ సంస్థ" అయిన తాము కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరవలసినదిగ ఉత్తర ప్రదేశ్ విధాన సభలోని అధికార కాంగ్రెస్ సభ్యులు ప్రత్యేక కాంగ్రెస్ నాయకుడు శ్రీ టి ఎన్ సింగ్ అంతకు ముందు ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు

విశాల దృక్పథంతో పార్టీని వీడి వెళ్ళిన వారిని వారి పిరాయింపుదారులనూ పరిగణించేలేమన, ఆ మిత్రులను "మాతృ సంస్థ"లోకి ఆహ్వానిస్తున్నామని అయన అన్నారు.

ప్రభుత్వం నిర్వాహకు పనిచేయించిన సంయుక్త దళ్ పార్టీలకు అయన కృతజ్ఞతలు తెలిపారు ఇది విరమణ పట్టుదలతో దళ్ పక్షాలకు కాదనకోవడానికి యత్నించగలరని అయన ఆశాభావం ప్రకటించారు.

యు. పి.లో ప్రధాన శాఖలన్నీ ముఖ్యమంత్రే నిర్వహిస్తారని ప్రకటన

లక్నో, అక్టోబర్ 19 (యు. ఎస్. ఐ)

ఉత్తర ప్రదేశ్‌లో హోంశాఖ, ఆర్థిక శాఖలతో సహా అన్ని ముఖ్య శాఖలను ముఖ్యమంత్రి శ్రీ టి ఎన్ సింగ్ నిర్వహిస్తారని సోమవారం అధికారికంగా ప్రకటించారు.

పరిపాలన, సాంస్కృతిక వ్యవహారాలు వ్యాయామ శ్రీ డి ఎన్ శుక్ల భారతీయ జాతీయదళ్ మంత్రి శ్రీ పర్మాను ఇచ్చారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ నరేంద్ర లాల్‌కు పబ్లిక్ వర్క్స్, ఎపేల్స్ శాఖలను అప్పగించారు.

పనిగిలిన శాఖలన్నింటినీ తాను తమ ముఖ్యమంత్రి శ్రీ టి ఎన్. సింగ్ నిర్వహిస్తారు.

ఈ మంత్రివర్గ సహచరులకు శాఖలు కేటాయించిన శాఖల వివరాలను శ్రీ సింగ్ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ బి గోపాలరెడ్డికి సమర్పించారు

శ్రీ సింగ్ సమర్పించిన జాబితాను గవర్నర్ ఆమోదించారు.

అక్టోబరు 26 నుండి హైదరాబాద్‌లో టి. కె. డి కార్యవర్గ సమావేశం

హుమాయిలీ అక్టోబర్ 19 (యు ఎస్ ఐ)

భారతీయ జాతీయ తమిళ కార్యవర్గం సమావేశాలు ఇదివరకు ప్రకటించిన ప్రకారం అక్టోబరు 22, 23 కాక అక్టోబరు 26, 27 న హైదరాబాద్‌లో జరుగుతాయి

ఉత్తర ప్రదేశ్ పరిస్థితివల్ల సమావేశాన్ని వాయిదా వేయవలసి వచ్చినట్లు టి కె. డి కేంద్ర కార్యాలయం మంగళవారం విడుదల ప్రకటనలో పేర్కొన్నారు.

చవాన్ ప్రకటన

(15 పేజీ తరువాయి)

యు. ఎస్. కాంగ్రెస్ హామీనిచ్చారు పేద రాష్ట్రాలు హెచ్చించాలని అయితే ఆ హెచ్చింపునకు ఉత్పత్తి అనుగుణంగా ఉండేటు చూడాలని. ప్రభుత్వోద్యోగులకు సంవత్సరానికి 106కోట్ల రూపాయల జీతాలు సహాయం చెల్లిస్తున్నప్పుడు సహాయానికి వాస్తవవిలువ లెక్కలయితే ఇటు ప్రభుత్వానికి అటు ఉద్యోగులకీకూ అధికంగానష్టమే కలుగగలదని అయన వివరించారు.

అనత్యాదక వ్యయం తగ్గుదార్యక్రమ విధానం పరీక్ష పెట్టవలసివుంటుంది ఒక క్రమబద్ధత ఉండాలని; ఉత్పత్తి ప్రధానమైన ఆర్థికవిధానాలు అవలంబించాలని; పరిశ్రమలలో పెట్టుబడుల పాత హెచ్చుదానికి కోటి నుండి 5 కోటి పరిశ్రమల లైసెన్సుల నిబంధనలను మినహాయించాలని శ్రీ కొత్తారీ సూచించారు.

ఒప్పుకోలుకు ఎప్పటికి ఎంతవరకు బ్యాంకులద్వారా సరఫరాకట్టవారో ప్రకటించాలని పత్రికలకోరగా అలక్షిత వర్గాలకు రుణసహాయం అందజేయడానికి ప్రభుత్వం కాయకల్పలు ప్రయత్నిస్తున్నదని శ్రీ చవాన్ హామీ ఇచ్చారు

దేశంలో ద్రవ్యోల్బణం వివరీతంగా పెరిగిపోతున్నదని ఇందిరాగాంధీ టుపత్యుడు శ్రీ ఎ. డి పటేల్ ఆందోళన ప్రకటించారు జాతీయంచేసిన 14 బ్యాంకులు అప్పుడే 4కోట్ల వడ్డీ చూపుతున్నాయి దీని సహాయం వడ్డీలో బ్యాంకులు పరిశ్రమల పట్ల వివక్షాపాలంతో వ్యవహరిస్తున్నాయని అయన అన్నారు.

శ్రీ భూపేష్‌గుప్త (సి.పి.ఐ) మాట్లాడుతూ ప్రభుత్వ నిత్యజీవితాలపైన వస్తువుల వ్యాపారంలోకూడా ప్రవేశించి స్టోర్స్ ద్వారా ప్రజలకు వస్తువులను పంపిణీ యాలని మాట్లాడారు.

ప్రతిపక్ష కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి మాట్లాడుతూ గ్రామీణ పనులు సహకారంతగడలో, పట్టణాలు రంగంలోగాక, ప్రభుత్వరంగంలోగాక ప్రజాకార్యక్రమాల కొరకు రంగంలో ప్రభుత్వం పథకాలు పెంచిందన్నారు

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ డి. ఎస్. పటోరియా మాట్లాడుతూ ఎగుమతులు పడిపోతున్నాయని దిగుమతులు పెరిగుతున్నాయని అన్నారు

అధికార కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ కె.ఎస్. బజాజ్ జీతాలు పెంచకుండా స్థిరీకరించాలని మాట్లాడారు ప్రభుత్వరంగంలో ఉత్పత్తి కష్టపడి పన్నుల రూపంలో ఆదాయం అవసరమైతే లాభాలను కూడా స్థిరీకరించాలన్నారు. ఉత్పత్తి దాడుల పారక భారతాలను ప్రభుత్వం పరిశీలించాలనికూడా అయన కోరారు.

రేపటి రెండురకాల కరెన్సీ-ఒకటి మామూలుకరెన్సీ పరికరాలు. రకాల కరెన్సీ లేక వల్లదవం-చెలామణిలో ఉన్నవి మరో అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్. కె. పాట్నీ అన్నారు. ఎమ్మెల్యేలు పింఛను క్రమబద్ధం చేయాలని అయన కోరారు

గ్రామాలలో లఘుపరిశ్రమల స్థాపనకు ధనికులు ముందంజ వేయాలని మంత్రి విజ్ఞప్తి

పంగారెడ్డి అక్టోబర్ 19

రాష్ట్రంలోని రైతులూ, వాణిజ్య సమాజాలు గ్రామాలలో లఘుపరిశ్రమల స్థాపనకు పూనుకోవాలని మంత్రి రాజనరసింహ విజ్ఞప్తి చేశారు.

గ్రామ ప్రజల ఆర్థిక స్థాయిని పెంచడానికి గ్రామ ప్రాంతాలలో లఘు పరిశ్రమల స్థాపన ఉపకరిస్తుందనటంతో రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి చెప్పారు

మెదక్ జిల్లాలో చెల్మడ గ్రామంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రారంభోత్సవం జరిపిన మంత్రి ఈ విషయాలు చెప్పారు

ప్రజలు తమ వెనకబడిన ఆర్థిక తొలగించుకోవటానికి కృషి చేస్తున్నప్రభుత్వం నుండి అధిక సహాయం పొందే ప్రయత్నం చేయాలనికూడా అయన అన్నారు

గ్రామ ప్రజల గృహనిర్మాణ సమస్యను పరిష్కరించేటట్లుగా మెదక్‌జిల్లా సహకార బ్యాంకు ఆధ్వర్యంలో పథకాల తయారయినట్లు, అవి ఇంకా పెంచాలని కావలసి ఉన్నదని అయన అన్నారు.

సంస్థానాధీశుల పిటిషన్ పరిశీలన

(15 పేజీ తరువాయి)

రాజులకు పరిగణ ఇవ్వడం నిలిపివేయడం పరిగణన చెల్లింపు ఉన్నదు పరిగణన అనేది లాంఛనం మాత్రమే

ప్రధాన వ్యాయమూర్తి కోక్కండమనుని ఈదరిబాషలో రెండు అంశాలున్నాయన్నారు మొదటిది ఈకేసులో కొరుజారి చేసే ఉత్తర్వులకు రాజ్యాంగంలోని 363 ఆర్టికల్ అవరోధించడం పరుగుపెంచాలి రెండవది రాజ్యాంగంలోని 32వ ఆర్టికల్ కింద ప్రాథమికహక్కు అటూ తమకు ఒకటి ఉన్నదని వివరించాలి.

ప్రాథమికహక్కులు అమలు పరచుకోడానికి రాజ్యాంగంలోని 369 ఆర్టికల్ ఒకటి ఉన్నప్పుడు మరేది అవరోధించాలని పిటిషనర్ వాదించారు. 369 ఆర్టికల్ ప్రకారం ప్రాథమిక హక్కులను సస్పెండ్ చేసే అధికారం రాష్ట్రపతికి ఉన్నది.

363ఆర్టికల్ సంస్థానాధీశులకే పరిమితమైనదనీ అమలును గురించి మాత్రమే పేర్కొంటున్నది. ఆ ఒప్పందాలను రద్దు చేసి ఏర్పాటు అయినవా 363 ఆర్టికల్ వర్తించదనీ రద్దు

వస్తుత కేసులో ఆ ఒప్పందాలకు వల్ల లేదా దానిలో అంశాల వల్ల ఇబ్బంది [illegible] "వివాదం" ఏదీ వస్తుతలేదు.

గంగి లక్షిత పూర్వకంగా [illegible] హక్కులు పాదుకుల గురించి వివాదాలు ఉంటాయి అభ్యంతరం లేదు

363 ఆర్టికల్‌లో ఒప్పందాలను అమలు పరచడంలో ఏర్పడే వివాదాల గురించిన ప్రస్తావన ఉండగా రాష్ట్రపతి ఉత్తర్వు పంపారనీ కనుక ప్రస్తుత పాదుకుల ప్రత్యేకతలను కుదుర్చుకున్నవి ఒప్పందాలకు సమస్యలు ఉత్పన్నమైన రాజ్యాంగపరంగా సమస్యలు పిస్తున్నవని శ్రీ పాట్నీవాలా వాదించారు.

291 వ ఆర్టికల్ 362 వ ఆర్టికల్‌ను విస్తరించేవరంగాను, 372వ ఆర్టికల్ కింద పారదిక ప్రాథమికహక్కుల లక్ష్యం చక్కడా చేసేవరంగాను 363వ ఆర్టికల్ వాక్యాలను చెప్పడం సమంజస వ్యాఖ్యాన సూత్రాలకు విరుద్ధమవుతుందని కూడా అయన అన్నారు

రాష్ట్రపతి ఉత్తర్వు దురుద్దేశంతో జారీ చేసినదనే రాజ్యాంగం పరిధిలో పార్టీవాలా వాదించారు. ప్రధాన వ్యాయమూర్తి 362 వ ఆర్టికల్ ఒకటో 291 వ ఆర్టికల్‌లో పేర్కొన్న ఒప్పందాలను ఒప్పందాలను దృష్టిలో ఉంచుకుని అన్న మాటలు ఉన్నాయని "సవరణ లేకుండా ఎంతో మాటలు లేవని గుర్తుచేశారు.

విద్యాకమిషన్ సిఫార్సులపై లెక్చరర్ల పిమర్శ

(15 పేజీ తరువాయి)

కేంద్ర సమన్వయత సమితం లేకుండా ప్రత్యేకంగా ఉద్యోగంలో ఎటువంటి కొనసాగింపు హామీలేం అనేవి వివరించలేదని అలోచన లేకుండా ఈ భావాలు భావాలు మన యూనివర్సిటీలలో కాలదోషం పట్టిన కలబసీన కరేక్షా వచ్చినవని. శ్రీ వరదరావు అన్నారు డిగ్రీ కోర్సులో విద్యా విషయము లేదనేవారు ఈ సిఫారసులలో మార్పులు రావాలని. ఇవేవీ అధికమందిది భావాలోచన రద్దుచేస్తే విద్యార్థులకు చాలా హాని జరుగుతుందని అయన అన్నారు.

జగిత్యాల కాలేజ లెక్చరర్ డాక్టర్ శ్రీ వాసుదేవాచార్య, కామారెడ్డి కాలేజ లెక్చరర్ శ్రీ రంగ సారాపటేల్ కాలేజ లెక్చరర్ శ్రీ అతీఖ్ వాలెయు శ్రీ వెంకటేశ్వర కాలేజ లెక్చరర్ శ్రీ రంగాచార్యులు మాట్లాడుతూ ఈ పత్రికా విద్యాలయాలు ప్రకటించిన సిఫారసులు

తెలంగాణా అనుబంధ కళాశాలలు ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయులు పర్యాటక దేశవిదేశాలు

ఆంధ్ర కళ్యవిద్యాలయ విద్యార్థి యూనియన్ ఉపాధ్యక్షుడు కె వి రమణ ప్రకటించినట్లు ఆంధ్ర ప్రాంతంలో అనుబంధ కళాశాలల ఉపాధ్యాయులు పాటిస్తున్న ఉద్యమం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ సంఘ కార్యదర్శి శ్రీ అరవింద కొరాట్కర్ పత్రికా ప్రకటించిన తీర్మానాన్ని పూర్తి ఆమోదించినది.

జనవాక్యం

అధికారుల ఇళ్లలో సిబ్బంది వెట్టిచాకిరి

ఆర్యా,

మహబూబ్ నగరం పట్టణంలో ప్రభుత్వ అధికారులు తమ క్రింద పనిచేసే సిబ్బందిచేత ఇంటి పనులు చేయించుకోవడం పరిపాటైనదనుంది. పబ్లిక్ వర్క్స్ శాఖ కార్యాలయ నిర్మాణ విభాగంలో పని చేసే గ్యాంగ్ కార్మికులు [illegible] తమ పనికాలం, అదేవి కేంద్ర పెంట కొట్టడం ఎత్తి దించడం మొదలగు ఇంటి పనులు చేయించడం జరుగుతున్నది. వారు [illegible] ప్రభుత్వం ఇవ్వడం. పనిమీద అధికారుల ఇండ్లలో చేయడం జరుగుచున్నది. ప్రత్యేకంగా వట్టి 22 సంవత్సరాలు గడిచినా [illegible] చేయుచే, విధానం ఇంకా మారలేదు

ఇందిరా గాంధి గారు పోషక జీతాలు పూర్తి అయినవి ఎక్కువపోతున్నది పోషణం అంటే బహుశా ఇందిరా గాంధి ప్రభుత్వం అమె అధికారవర్గం చేయించే పెట్టడానికి అమె చెప్పే పోషణకే ఎక్కడ పొత్తు కుదరడం లేదు.

కేంద్ర యూనియన్లు పనివారికి వారు ప్రభుత్వం నుండి రావలసిన హక్కులకోసం మాత్రమే పోరాడుతారు కాని పాటుపడుగా వారికి జరిగినట్టు అన్యాయాన్ని గురించి ఎక్కడా పోరాడుతున్నట్టు కనపడదు. మహబూబ్‌నగర్ బస్టాండ్ ప్రతి రిపాస్టు పిటిషన్ ఇదే పనుల జరుగుచున్నది. కాబట్టి ప్రభుత్వంవారు తమలాంటి పనివారికి వెలకట్టి చెప్పుకోవలసిన అర్థిక అర్థి దుర్వినియోగానికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలు పోరాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఏవి ఉద్యోగులపై అధికార పరంపర శిక్షానికి పూనుగా పట్టి నివ్వకపోతే స్వయంగా ఎదురు యుద్ధపరిపాలనం ప్రత్యక్ష చర్యకు పూనుకోవలసివస్తుందని, హెచ్చరిస్తూ అధికారులు తమ పైవారికి సంతలో మార్చుకోవ తమ తమ పదవులను వక్రమార్గాన పెంచుకొన్నారని అర్థమవుతుంది.

ఏ చంద్రయ్య
అర్యపేట,
పట్టణ యువజన సంఘం,
మహబూబ్‌నగర్.

* * *

దీపావళికి జీతాలు ముందుగా చెల్లించాలి

ఆర్యా,

హిందువులకు ముఖ్యమగు పండుగల దీపావళి పండుగ ప్రత్యేక పండుగ. ఈ దీపావళి పండుగ 29 తేదీలో వస్తున్నది. [illegible] పనివారి రోజులు అవసరమగు [illegible] తేదీలో చూచి డబ్బు లేక చాలామంది పనివారు పడుచుంది.

ఈ పండగ ప్రాముఖ్యత తమ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వెల జీతాలను 27 తేదీ [illegible] కొరకుచున్నాను.

ఒక ప్ర
బోలారంగర్ వీధి
వరంగల్.

ముఖ్యమైన వార్త



అందమైన కాబినెట్‌తో కలర్ లైటు అమర్చిన ఎయిర్ మార్షల్ ట్రాన్సిస్టర్ 5 వం. గ్యారంటీ వాల్వులతో ప్రత్యేక చెందినట్టి 1971 మోడలను వెలలు రు: 10/- వాయిదా చొప్పున కొనండి: ధర రు: 260/- కి తగ్గించ బడింది కొనగోలు దార్లు ఇండ్లవద్ద హర్తి పేరు వరైన అడ్రసు వ్రాసి పంపండి: గిడ్స్ వాల్వ్ ద్వారా పంపబడును

AIR MARSHAL AGENTS — (ABS) DELHI-31

"చార్మినార్ కోక్"

గృహాలకు పనికివచ్చే మంచిబొగ్గు ఎక్కువసేపు కాలతుంది చార్మినార్ కోక్ మీరు వాడిబొగ్గు వంటచెరకు ఖర్చుల తగ్గిస్తుంది వంటచెరకు కిలోకూడా కిలోకు 17 పైసల చొప్పున చార్మినార్ కోక్ పొగలేకుండా — వుండి కిలోకు 20 పైసలకు మీ యింటికి చేరుస్తాము అడగండి చాలులేవు

కోల్ డిపోలకు హోటల్స్‌కు, బారీకొనగోలుదార్లకు తక్కువ రి.180/- ప్రత్యేకరేటు

మీకు కావలసిన వాటికి అర్డర్లు పంపండి:

శ్రీ నర్సింగ్ ఇండస్ట్రీస్
14-7-9 బేగంబజార్ పోస్టు
ఫోన్: 47337

"ఒక్కక్కప్పుడు పని వత్తిడి జాస్తి అయి విపరీతంగా తలనొప్పి వస్తోంది"

అంటాడు బొంబాయిలో ఆఫీసరు వివిన్‌జైన్

తలనొప్పా? సత్వర నివారణకు అనాసిన్ తీసుకోండి

బలీయమైనది వెద్దల కొరకు— సురక్షితమైనది పిల్లల కొరకు

అనాసిన్ బలీయమైనది—ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు జేసే బాధా నివారక పదార్థాలు ఎక్కువగా కలిగి యున్నది. అనాసిన్ సురక్షితమైనది—ఇది డాక్టరు ఇచ్చే ప్రిస్క్రిప్షన్ లాంటి మందుల కలయిక. అనాసిన్—తలనొప్పి, జలుబులు, ఫ్లూ, సదుంనొప్పి, వంటి నొప్పి, కండరాల నొప్పులకు, తీసుకోండి.

బలీయమై, సురక్షితమైన

అనాసిన్

భారత దేశంలో అధిక జనాదరణ పొందిన బాధానివారిణి

4 విధాలుగ వినియోగిస్తుంది

A-44 Regd. User of TM: Geoffrey Manners & Co., Ltd.

ఆదనపు సంపాదన పరుల్లో మీరూ చేరండి ఇప్పుడే

"మూడే మూడు నెలల్లో 2000 రూపాయలు సంపాదించాను. ఆదాయాలు తరుగుతూ, ధరలు పెరుగుతూవున్న ఈ రోజుల్లో ఇదెంతగానో అదుకుంటుంది. వేనొక ఇల్లాలిని. నా తీరిక సమయంలోనే ఇదంతా సంపాదించాను. ఆపని మీరు కూడా చేయవచ్చును."

అని విజయవాడ వాసి శ్రీమతి రామసీత అంటున్నారు. బోలెడంత చోరవ, కొన్నిగంటల తీరికఉన్న ఇల్లాలు ఆవిడ. ఏమిటావిడ కిటుకు? ఆమె "మార్గదర్శి" ఏజంటు.

ఆమెకు వచ్చిన, మనను మెచ్చిన పనులు అంటే – ఇరుగు పొరుగు వారితో పిచ్చాపాటి, స్నేహితురాండ్రతో. మాటామంతి, కొత్త ఇల్లాండ్రతో దోస్తీ చేస్తూనే ఈ డబ్బు సంపాదించిందామె. నెలనెలా తీరిక వాయిదాలలో డబ్బును చక్కగా ఎలా మదుపు పెట్టవచ్చునో ఆమె వారికి చూపించింది. తెచ్చిన ప్రతి పైసాతోనూ ఆమెకు మంచి కమీషన్ వచ్చింది.

మీరూ లాభం పొందండి. "మార్గదర్శి" చిట్‌ఫండ్ ఏజంటుగా చేరండి. ఇతరులకు డబ్బు విషయంలో మంచి సాయం చేసినట్లూ అవుతుంది. మీ ఆదాయానికి మరికొంత జోడించినట్లూ అవుతుంది. అందువల్లనే ఇది తీరిక సమయాన్ని పంచ్చుపేగా, సాధకంగా వినియోగించే చక్కని వ్యాపకం.

డబ్బుకోసమేనా మీ చింత? మార్గదర్శి ఉన్నది మీ చింత!

మార్గదర్శి

చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

(లాడ్ సెంటర్, హైదరాబాదు-1 బిషెంట్‌రోడ్డు, విజయవాడ-2 మెయిన్‌రోడు విశాఖపట్నం-1

MRGR.

రాష్ట్రంలోని కేంద్ర కర్మాగారాలకు అనుబంధ పరిశ్రమల ఏర్పాటు

వాణిజ్యపరిశ్రమలమండలి సభ్యులుశ్రద్ధ వహించాలని ముఖ్యమంత్రి సూచన

హైదరాబాద్, అక్టోబరు 19 (యు ఎస్ ఐ)

రాష్ట్రంలో కేంద్ర పరిశ్రమలకు తగిన అనుబంధ పరిశ్రమలను వెలకొల్పాలని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల మండలి సమాన్య సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. కేవలం కేంద్ర పరిశ్రమలను వెలకొల్పినంతో మాత్రాన పరిపోదని ఆయన అన్నారు.

కేంద్రం అభివృద్ధికి మొత్తం పెట్టుబడి పెట్టిన పరిశ్రమలలో అధికభాగం అత్యంత తక్కువగా ఉన్నదని ఇది మన రాష్ట్రంలో జరగనియమని ఆయన అన్నారు రాష్ట్రంలో ఏర్పాటు చేసే కేంద్ర పరిశ్రమలకు తగిన అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుచేసే ప్రభుత్వంతో పాటు వాణిజ్య పరిశ్రమల మండలుల సమాన్య కూడా తగిన శ్రద్ధ చూపాలని ఆయన అన్నారు.

రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన పారిశ్రామిక సంబంధాల బిల్లు విషయంలో సమాన్య వ్యక్తం చేసిన ప్రతికూల అభిప్రాయాలను ప్రభావించి తాను ఈ అభిప్రాయాలను స్వయంగా పరిశీలిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి భంగకలించేది జరగదని ఆయన అన్నారు. అయితే పరిశ్రమలలో మంచి సంబంధాలు నెలకొల్పే విషయం పారిశ్రామిక వేతన కార్మికులతో సంబంధాలను పెంచుకోవాలని ఆయన సూచించారు

అన్యాశంపన్ను విషయంలో వాణిజ్య పరిశ్రమల వర్గాలు చేసిన విజ్ఞాపనలను పరిశ్రమలశాఖ త్వరలో ఏర్పాటుచేస్తున్న సమావేశంలో చర్చిస్తానని ఆయన అన్నారు. ప్రభుత్వానికి వాణిజ్య, వ్యాపారవర్గాలకు మధ్య విభేదాలు తగవు అప్రయోజకం కాదని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రపతిపాలన విధింపు చెలుబాటుపై కోర్టుకు విచారణాధికారం లేదు

అలహాబాద్ హైకోర్టు తీర్పు

అలహాబాద్ అక్టోబరు 19 (పి టి ఐ)

అక్టోబరు 2వ ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలనను విధించు రాష్ట్రపతి జారీచేసిన ఉత్తరువును కొట్టివేయాలంటూ పయనిపోవలిస్టపార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంకటరావ్ పట్టి సభ్యుడు శ్రీ ధర్మవీరగోస్వామి శ్రీ రామ్ పూజపటేల్ అలహాబాదు హైకోర్టులో పెట్టిన రిట్ దరఖాస్తును తోసిపుచ్చిన కారణాలను వేరు అలహాబాదు హైకోర్టు ప్రకటించినది.

రాజ్యాంగంలో 356వ ఆర్టికల్ క్రింద జారీ అయిన రాష్ట్రపతి ప్రకటన న్యాయపరిధితో రద్దయింది

తమ అధికారాల వినియోగం గురించి రాష్ట్రపతి ఏ కోర్టులకూ జవాబుదారు కాదు అన్న రాజ్యాంగంలో 361వ ఆర్టికల్ విధిస్తున్నందువల రాష్ట్రపతి ఉత్తరువు చట్టబద్ధమైనదే కానీ పరిశీలించే అధికారం హైకోర్టుకు లేదని అందుకనే రిట్ పిటిషనను కొట్టివేసినట్లు హైకోర్టు ప్రకటించినది.

నాగారం సమితిలో రోడ్ల నిర్మాణానికి లక్షా 45 వేలు

(ఆంధ్రభూమి విలేకరి)

సూర్యాపేట అక్టోబరు 19

నల్లగొండజిల్లా నాగారం పంచాయతి సమితికి చెందిన వివిధప్రాంతాలు సంఘాల సమావేశాలు ఇటీవల జరిగాయి

సమితి అధ్యక్షుడు శ్రీ కె. శ్యామసుందర్ రెడ్డి అధ్యక్షతనహెల్ంగా ఉ

ఆయా అభివృద్ధి కార్యక్రమాలకోసం ఈ సంవత్సరం విదంగా నిధులు మంజూరు చేశారు.

కొత్తరోడ్ల నిర్మాణానికి లక్షాపదిహేను వేలు, పాతరోడ్ల మరమ్మతులకు 23 వేలు, మంచినీటి బావులకోసం 91 వేల ఐదు వందలు, చెరువులు కుంటలమరమ్మతులకు 4 వేలు పాఠశాలల భవనాలకోసం 33 వేలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం కోసం 60 వేల రూపాయలను కేటాయించారు.

వెలూరులో వచ్చే వెల 5న వెనుకబడిన వరాల విద్యార్థుల సమ్మేళనం

కావలి అక్టోబరు 19

వెల్లూరులో కావలిలో వచ్చేవెల 5, 6 తేదీలలో పెద్దూర్లు కులాల. వెనుకబడిన వర్గాల విద్యార్థుల సమ్మేళనం జరుగుతుంది

కేంద్ర కార్మికమంత్రి శ్రీ వి. వంటివయ్య ఈ సమ్మేళనాన్ని ప్రారంభిస్తారు. రాష్ట్ర హోం మంత్రి జె. వెంకటరావు సమ్మేళన సమాపన వేడుకలలో ఉపన్యసిస్తారు.

రాష్ట్ర మంత్రులు శ్రీ ఎ వంటివరెడ్డి, ఎ. భగవంతరావులు ప్రారంభోత్సవసమాపన వేడుకలకు అధ్యక్షత వహిస్తారు.

ప్రతినిధుల పక్షాన రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతులచ్చన్న అధ్యక్షత వహిస్తారు.

కళాశాలలో చదివే పెద్దూర్లు కులాల వెనుకబడిన వర్గాల విద్యార్థులకు జీతాలు తక్కువగా బ్యాంకులనిధులు మంజూరు కావటం ఈ సమ్మేళన చర్చలలో ప్రధాన అంశం

"దేశంలో వెనుకబడిన వరాల అభివృద్ధికి అడుగులు, వాటి సమస్యలను అవి పరిష్కరించుటపై గోష్ఠిగూడా ఈ సమ్మేళనంలో జరుగుతుంది.

నదాశివపేట మున్సిపల్ కార్యవర్గం

నదాశివపేట, అక్టోబరు 19

నదాశివపేట మున్సిపల్ కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు దేశెట్టి బసవరాజు, మాడిశెట్టి రాచయ్య, బిల్వం రాములు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఐ.ఆర్-8 ధాన్యం ధర క్వింటాల్‌కు 51 రూపాయలు

మనపురం, అక్టోబరు 19

కావనపల్లి శ్రీ టి. లక్ష్మారెడ్డి ఈ వెల 14వ తేదీన మనపురం పంచాయతి సమితి స్థాయి సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ ఇలా చెప్పారు. "జిల్లాలో రైతులు ఒ లామంది అధికదిగుబడినిచ్చు ఐ.ఆర్-8 వరి వంగడాన్ని వాడి అధికపంట తీస్తున్నారు. ఈ కారణంగా వరంగల్ మార్కెటుకు తీసుకువస్తే కొనగలదాని అత్యల్ప ధరకు అమ్ముకుంటున్నారు. అందువల్ల రైతులలో ఈ ధాన్యం ఉత్పత్తిపై కొంత నిరుత్సాహం వచ్చింది."

"జిల్లా కలెక్టర్ ఈ విషయం భారత జాతీయ ఆహార సంస్థవారితో చర్చించి నదిగు ధాన్యాన్ని తీసుకొని రావడానికి వీలుపడుగు గమక దూర ప్రాంతాలలోని రైతులకు సహాయకారిగా ప్రతి తాలూకా కేంద్రంలో ఒక కొనగోలు నిధులని తెరిపించ యత్నిస్తున్నారు. అని అత్యంతందరలోనే కార్యరూపం దాల్చగలదని ఆశాభావం వ్యక్తపరచారు శ్రీ రెడ్డి.

దక్షిణ మధ్య రైల్వే అకౌంట్స్ విభాగం కార్మిక సంఘం

సికింద్రాబాద్, అక్టోబరు 19

సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే అకౌంట్స్ విభాగం కార్మిక సంఘ కార్యవర్గసభ్యులుగా ఈక్రిందివారు ఎన్నికైనారు.

శ్రీయుతులు పి.ఆర్. బాలకృష్ణ (అధ్యక్షుడు) డి ఎస్. మహేంద్రకర్, ఎస్. సెంబలయ్య, ఎస్ వీరాస్వామి (ఉపాధ్యక్షులు) ఎ. ఎస్ నాగరాజారావు (కార్యదర్శి) ఎస్. వి మోహన్, ఎస్. ఎస్. కిట్టూర్, కావన్‌కలి (సహాయ కార్యదర్శులు) ఎస్. బ్రహ్మానందం (కోశాధికారి).

కరీంనగర్ సమితి రాబీ పథకం

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, అక్టోబరు 19

గత శనివారంనాడు జరిగిన కరీంనగర్ సమితి స్థాయి సంఘాల సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ ఇ. గోపాలరావు అధ్యక్షత వహించారు.

5 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన రాబీ పథకానికి ఈ సమావేశంలో ఆమోదం లభించింది.

రాబీ పంటల ఉత్పత్తి 7 శాతం పెరిగేటు నయత్నించాలని, 250 ఎలక్ట్రిక్ మోటార్లు 50 ఆయిల్ ఇంజను కొత్తగా సమితి ఉపయోగానికై కొనాలని, 269 పేద్యపు బావులను నిర్మించాలని; 2 వందల కూరగాయల తోటలను 5 వందల ఫల వృక్షాలను పెంచాలని, ఎక్కువ దిగుబడి నిచ్చే పరివంగడాల విత్తనాలు 1720 బస్తాలు రైతులకు పరపరా చేయాలని, 22 వేల 350 బస్తాల రసాయనికి ఎరువు 2 వేల 5 వందల కిలోల క్రిమి సంహారక మందులు 7 వందల రూపాయల విలువగల స్ప్రేయర్స్ రైతులకు అందచేయాలని, 2 వేల కంపోస్టు ఎరువుల గుంటలు త్రవ్వించాలని 2 వేల ఎకరాలలో పచ్చిక పెంచాలని వంద ఎకరాలను వ్యవసాయానికి ఉపయోగించేటు కాగువరచాలని, 50 వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాలు నిర్వహించాలని ఈ పథకంలో వివరించారు.

సదాశివపేట సమితిలో రోడ్ల నిర్మాణానికి లక్షా 45 వేలు

(ఆంధ్రభూమి విలేకరి)

సూర్యాపేట అక్టోబరు 19

నల్లగొండజిల్లా నాగారం పంచాయతి సమితికి చెందిన వివిధప్రాంతాలు సంఘాల సమావేశాలు ఇటీవల జరిగాయి

సమితి అధ్యక్షుడు శ్రీ కె. శ్యామసుందర్ రెడ్డి అధ్యక్షతనహెల్ంగా ఉ

ఆయా అభివృద్ధి కార్యక్రమాలకోసం ఈ సంవత్సరం విదంగా నిధులు మంజూరు చేశారు.

కొత్తరోడ్ల నిర్మాణానికి లక్షాపదిహేను వేలు, పాతరోడ్ల మరమ్మతులకు 23 వేలు, మంచినీటి బావులకోసం 91 వేల ఐదు వందలు, చెరువులు కుంటలమరమ్మతులకు 4 వేలు పాఠశాలల భవనాలకోసం 33 వేలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం కోసం 60 వేల రూపాయలను కేటాయించారు.

22 నుండి వెంకటేశ్వర యూనివర్సిటీలో ఉన్నత విద్యపై గోష్ఠి

తిరుపతి, అక్టోబరు 19 (యు ఎస్ ఐ)

ఈనెల 22వ 23వ తేదీలలో ఇక్కడి ఉన్నత విద్యపై రెండు రోజుల గోష్ఠి జరుగుతుందని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. జనార్దనరెడ్డి వేడి తెలియచేశారు.

ఉన్నత విద్యాబోధనలో మార్పులు, అధ్యయన పద్ధతులు, ముస్తాగు అంశాలను ఈ గోష్ఠిలో చర్చిస్తారు.

శ్రీ వెంకటేశ్వర, ఆంధ్ర, ఉస్మానియా, మద్రాసు విశ్వవిద్యాలయాల అకాడమి కౌన్సిల్ సభ్యులు ప్రముఖ విద్యావేత్తలు ఈ గోష్ఠికి హాజరవుతారు.

దేశంలో అవినీతి శక్తుల ప్రాబల్యం

కేంద్రమంత్రి నందా ఆందోళన

వారణాసి, అక్టోబరు 19 (పి టి ఐ)

దేశంలో "అవినీతి శక్తులు" కేంద్ర హోంమంత్రికంటేకూడ బలంగా ఉన్నాయని కేంద్రమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అన్నారు.

తాను కేంద్ర హోంమంత్రిగా ఉన్నపుడు అవినీతిని అంతం చేయగలనని భావించానని ఆయన భారత్ సేవక్ సమాజ్ (రెల్వేశాఖ) సదస్సున పాల్గొంటూ అన్నారు

అయితే అవినీతిశక్తులు హోంమంత్రి కంటే బలంగా ఉన్నాయని తాను వెంటనే గ్రహించినట్లు ఆయన అన్నారు

అవినీతి దేశం అంతటా పాకుతున్నందున రెల్వేలలో దీనిని నిర్మూలించడం కష్టమని ఆయన వివరించారు.

రెల్వేలలో భారీ నష్టం కలగజేస్తున్న సమాంతర వ్యతిరేక శక్తుల కార్యకలాపాలను అరికట్టేందుకు రాష్ట్రీయ లోకసేవక్ వెల కొల్పాలని శ్రీ నందా సూచించారు.

వక్తలైన "విద్యావంత" వర్గాలను ఆయన ఖండించారు.

వేరుసెనగ నూనె ధరల పెరుగుదలను అరికట్టాలని విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 19 (ఎ ఎస్. ఎస్.)

